Reg. No. 1118. విడివత్రిక అణ్ణర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL. 30. ANDHRA PATRIKA, MADRAS. SATURDAY. 11-3-1944 No. 287

బాపాలాల్ అండ్ కో.,
వజ్రములు, ఆభరణములు, బంగారు, వెండి
సామానులకు నమ్మకమైన స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్తకాబజార్, పి. టి. మద్రాసు.

శాంతికాములనే సంధిసభకు పంపాలి

శ్రీనివాస శాస్త్రిగారి హెచ్చరిక

"రంగువిభేదం పోతేనేగాని శాంతిఉండదు"

బొంబాయి, మార్చి 9:—

నేటిసాయంకాలము రైట్ ఆనరబిల్ శ్రీనివాసశాస్త్రిగారు, 'యుద్ధములను రద్దుచేయుట, అను విషయమైన భా. విద్యాసంఘములో నుపన్యసించుచు, ఇతరులపై యుద్ధము ప్రకటించు సందర్భమున స్వతంత్ర జాతులన్నియు తమ సర్వస్వతంత్రాధికారములలో కొన్నిటిని వదలుకొనవలెననియు, యుద్ధస్థానే శాంతియుతము రాయబారములను, మధ్యవర్తిత్వమును అంగీకరింపవలెననియు చెప్పిరి. శాంతిస్థాపనకొరకేర్పరుపబడు అంతర్జాతీయసంస్థకు మాత్రమే యుద్ధము ప్రకటించు అధికార ముండవలెనని చెప్పిరి.

"మిత్రమండలివారు శాంతికాములనుటచే వారు పూర్తిగా ఆయుధములను విసర్జింపనవసరములేదనియు, పూర్తిగాఆయుధములను విసర్జింపవలసినవారు ఇతరదేశములను హరింపజూచువారనియు చెప్పుచున్నారు. కాని యిది భవిష్యత్ యుద్ధములకు కారణఘాతమును. కొన్నిదేశములవారు శాంతికాములనియు, కొన్నిదేశములవారు యితరదేశాపహరణ కాంక్షులనియు చెప్పుట హాస్యాస్పదము. బ్రిటను అమెరికాలకు గొప్ప సైన్యము లుండినయెడల వానినవి కేవలము ఘనతకు, ఆడంబరమునకు మాత్ర ముంచుకొనునని వాదించుట హాస్యాస్పదము.

శాంతికాములను సంధిసభకు పంపవలెను

అక్షరాజ్యములపై యుద్ధము కొనసాగించుచున్నవారిని యుద్ధవిరామములో సంతకములు జరుగగానే తొలగింపవీలులేదు సంధిసభలో చర్చిలు బ్రిటను ప్రధాన ప్రతినిధిగానుండును. ముందు శాంతి యేర్పడవలెనన్న మరియొక యుద్ధమునకు తాము సంసిద్ధులై యుండు టవసరమని చర్చిలుగారును, ఆంగ్ల విదేశాంగమంత్రి ఈడెన్ గారును చెప్పియుండిరి. ఇట్టివారు యుద్ధములను పూర్తిగా బహిష్కరించు సంధిచేసికొనవలసిన అవకాశ మేమున్నది? యికముందు అసలు యుద్ధములే యుండగూడదని నమ్ముచారే



యుద్ధముల నన్నిటిని ఆపగలుగుదురు. కావున అన్ని దేశములవారు, విజయమునకు కారణఘాతమైన మంత్రులు, సర్వసేనాధిపతులతోబాటు (వీరిని మినహాయింప వీలు కాదు) స్థిరమైన ప్రపంచశాంతియందు గాఢ నమ్మకము, విశ్వాసము కలవారినిగూడ అధిక సంఖ్యాకులుగా పంపవలసియున్నది. 'మీ పని అయిపోయినది, మాకు అవకాశ మొసంగుడు' అని చర్చిలుగారికి చెప్పగలవారిని పంపవలసియున్నది.

జాతివివక్షణను తొలగింపవలెను

రంగు వివక్షణను పూర్తిగా తొలగించినగాని ప్రపంచములో స్థిరమైన శాంతియుండదు. జాతికిని జాతికిని మధ్య యిది గొప్ప అడ్డంకిగా నున్నది. ఆర్థికసమస్యతో మిళితమైయున్న ఈ రంగుసమస్య యిదివరలో ననేక కష్టములకు కారణఘాతమయ్యెను. ఇదివరలో పరిష్కారము కాకపోవుటవల్ల ఈ సమస్యను యిప్పుడు పరిష్కరింపవలసిన ఆవశ్యకత హెచ్చినది. ఇంతవరకు తెల్లజాతులవారు మానవకోటిపై యధేచ్ఛగా అధికారము చెలాయించుచుండిరి. రంగుజాతులవా రందరు ఆర్థిక, రాజకీయ పారతంత్ర్యమునం దుండబడిరి.

అమెరికాలో నీగ్రోసమస్య యింకను పరిష్కారము కాకున్నది. బ్రిటనులో పరిస్థితులు కొంచెము మెరుగుగా నున్నను నల్లవారికి తిగిన మర్యాద జరుగుటలేదనియు, ఎంత గొప్పవారైనను సరే నల్లవారిని తెల్లవారికంటె తక్కువగా చూచుచున్నారనియు బుజువుచేయుట కిటీవల అనేక నిదర్శనములు చూపబడినవి. ఇక బ్రిటిషు అధినివేశముల విషయమై చెప్పవలసిన పనియే లేదు. భారతీయుల నవమానించిన దక్షిణాఫ్రికా శాశ్వతమను అపకీర్తిని సంపాదించుకొనుచున్నది.

రంగు వివక్షణ పోవలెనని గత యుద్ధానంతరము వార్సెలీసులో జపాను కోరెను, కాని ప్రయోజనము లేక పోయెను. ఏనో పొకార్యము లిచ్చి జపానును సంతృప్తి పరిచినని ఊహింపవచ్చును. ఈ మాటు యిట్టి పొరబాటు జరుగరాదు. జనసంఖ్యలో తెల్లవారికంటె నల్లవారు చాలహెచ్చు. తెల్లవారి అధికారము క్రింద నుండుట కిక మీద నల్లజాతులవా రంగీకరింపరు.

చైనాకు తోడ్పడవలెను

విజయము పొందిన రాజ్యములలో నొకటగుటచేత యిందు విషయమై సంధిసభలో చైనా ప్రస్తావింపవచ్చును. తమ దేశమునకు వలసవచ్చువారి యెడల యిదివరకే అమెరికా తన వైఖరిని మార్చుకొనుచున్నది. మిగిలిన ప్రతిబంధకములను గూడ తొలగింపవలెనని చైనా కోరును. చర్చిలుగారు తన సౌజన్యము నంతటిని ఉపయోగించి చైనాను చిన్నబుచ్చవచ్చును. మనప్రజలు చైనావారికి తోడ్పడి తమ అభిప్రాయములను స్పష్టముగా, స్ఫుటముగా, ధైర్యముగా తెలుపవలెను. గట్టివారిని మనము సంధిసభకు పంపవలెను. అస్వతంత్రులమైనను, మనకు సంధిసభలో స్థానము నిరాకరింపజాలరు. స్వతంత్రులము కాకపోయినను మనము ధైర్యము వహించి ఒక్క భారతదేశక్షేమమునకు మాత్రమే గాక, ఆసియా క్షేమమునకును, తెల్లవారి జాత్యహంకారమునకు గురియైనవర్ణజాతుల క్షేమమునకును నడుములుకట్టి నిలవవలెను. రంగు జాతులను విముక్తిచేయు ప్రయత్నమునందు మనము ప్రధానపాత్ర వహింపవలెను. ఈ అవకాశము తప్పిపోయిన యెడల చాల కాలమువరకు మరల మనకు అవకాశము దొరకదు."

అ. ప్రె.

"జిన్నాతో రాజీ సాధ్యమవుతుంది"

సి. రాజగోపాలాచారిగారి హితోపదేశం

లక్నో, మార్చి 9.—

ఇదివరలో సంయుక్త పరగణాల కాంగ్రెసు మంత్రివర్గమునందు ప్రచురణశాఖా మంత్రికి కార్యదర్శిగా పనిచేసిన గోపీనాథ్ వాస్తవాగారి సంపాదకత్వమున ప్రకటింపబడు "హిందూస్తాన్" అనే ఇంగ్లీషు వారపత్రికలో మార్చి 10 తేదీని సి. రాజగోపాలాచారిగారి, వేలమాటలతో నిండిన వ్యాస మొకటి ప్రకటింపబడుచున్నది. దానిలో సి. రాజగోపాలాచారిగారు రాట్లు వ్రాసిరి.

"ముస్లిములీగువారితో సమాధాన పడవలసినదే బ్రిటిషువారితో మనకు రాజీకుదురుతుంది. మరో విధముగా చెప్పుకొందు. అంతవరకు దేశస్వాతంత్ర్యమునుగూర్చిన మాటలన్నట్టి పరాయణ వాక్యాలే. జిన్నాగారితో రాజీపడ్డతి సాధ్యమవుతుంది. జిన్నాగారి కోరిక యావత్తుగాని, ఆయన కోరికలలో కొన్నిగాని, నేను ఆమోదించుచున్నాను కాని, ముస్లింలీగుతో సమాధానపడకుండా దేశస్వాతంత్ర్యమును సాధింపజాలము. నిజ సందర్భములను గ్రహించితే, వర్తమాన కాలంలో పని జరుగవలసియుంటే, దేశస్వాతంత్ర్యం కోరేవారు ముస్లింలీగుతో స్వచ్ఛహార పరిష్కారం చేసుకోవాలి.

యుద్ధమంత్రివర్గంలో కాశ్మీర్ మహారాజా

న్యూఢిల్లీ, మార్చి 10:—

సర్ ఫిరోజ్ ఖాన్ నూన్‌తో బాటుగా యుద్ధమంత్రివర్గంలో పాల్గొనవారికి ఇండియా ప్రతినిధిగా రావలసిందని వచ్చిన ఆహ్వానాన్ని కాశ్మీర్ మహారాజాగారు అంగీకరించారు.

గురుడు వరుడాయె!

బొంబాయి, మార్చి 9:

బొంబాయి రాష్ట్రంలోనిసాంగ్లీ సంస్థానంలో 19 సం॥ వయస్సు గల బ్రాహ్మణయువతి మామూలు ప్రకారంగానే ఒకనాటి ఉదయం పాఠశాలకు వెళ్లింది. ఆ పాఠశాలలో ఉపాధ్యాయుడున్న గురువుగారినే హిందూమతవిధుల ప్రకారంగా ఆనాడే వివాహం చేసికొని, సాయంకాలం వివాహమైన ఇల్లాలుగా యింటికి వచ్చింది. ఉదయం అవివాహితగా గురువుగారి వద్దకు వెళ్లి నాయంత్రం వివాహితగా యింటికి వచ్చింది. చదువుచెప్పిన గురుడే వరుడైనాడు. ఈ సంగతి మరునాడు ఆపిల్లతండ్రికి తెలిసింది. ఆమెను ఇంట్లో నుంచి బయటకు పోనీయకుండా కాపలాలో ఉంచాడు. ఆమెను పెండ్లి చేసుకొన్నటీచరు తాను పెండ్లాడిన పిల్లను తనకు ఒప్పజెప్పవలసినదిగా మేజస్ట్రేటుకు దరఖాస్తు పెట్టుకొని, మేజస్ట్రేటుయొక్క ఆర్డరును కూడా పొంది తన భార్యను తనకు వశపరచవలసినదిగా ఆ పిల్ల తండ్రిని కోరుచున్నాడు.

ఈటీచరుకు అదివరకే ఒక భార్య సజీవంగా ఉన్నది. ఆ భార్యకల్ల అతనికి ఇద్దరు బిడ్డ లున్నారు.

మాక్స్‌వెల్ స్థానేమూడి

హోం మెంబరుగా నియామకం

మూడి వచ్చేవరకు తార్కీ హోం మెంబర్

న్యూఢిల్లీ, మార్చి 10:—

సర్ లెనాల్టు మాక్స్‌వెల్ స్థానే ఆర్. యస్. మూడీ హోం మెంబరుగా నియామకమైనాడు. ఏప్రిల్ 4 వ తేదీన మాక్స్‌వెల్ ఉద్యోగం విరమిస్తాడు.

మూడి ప్రస్తుతం బీహార్ గవర్నర్. మే నెలలో సర్ తామస్ రుథర్‌ఫర్డు నెలవు పూర్తిచేసుకుని వచ్చినదాకా ఆయన బీహార్ గవర్నర్‌గానే ఉండవలెను. ఆ తర్వాత రెండు నెలల నెలవుమీద వెళ్లి, జులై నెలలోగాని హోం మెంబరుగా రాలేడు.

అందుచేత ఇంతలోగా సర్ జాన్ తార్కీ హోం మెంబర్ పదవిని నిర్వహించవలెనని నిర్ణయమైనది.

ఆర్థిక సభ్యుడు సర్ జెరెమి రైసిమన్ ఏప్రిల్ 8 వ తేదీన ఉద్యోగం విరమించడు. ఆ తర్వాత మరి కొంతకాలం ఆయన పదవిలో ఉండవలెనని నిశ్చయమైనది.

ఏప్రిల్ తర్వాత ఒక సంవత్సరం వైస్రాయ్ ఆర్థికసభ్యుడుగా ఉండవలెనని ప్రభుత్వ సంకల్పమని అధికార రీత్యా వెల్వడిన ఒక పత్రికాప్రకటన తెలియజేస్తున్నది.

కాంగ్రెసు ఎన్నికల విజయము

అహమ్మదాబాదు, మార్చి 10:—

అహమ్మదాబాదు డిస్ట్రిక్ట్ బోర్డు ఎన్నికలలో 50 స్థానములలో కాంగ్రెసుపక్షమునకు 38 స్థానములు లభించినవి. స్వతంత్రపక్షమువారికి 8, ముస్లిములకు 6 వచ్చినవి.

అ. ప్రె.

ఇంగ్లండులో ఫాసిజం

ఉన్నదని ఒకరు లేదని మరొకరు

లండన్, మార్చి 8:—

శాంతివాది బెవ్ఫర్డ్జు ప్రభువు తిరుగుబాటు ధోరణిలో ప్రసంగించెనని నేడు ప్రభుత్వ మధ్యక్షుడైన బ్రిటిస్ ఫీడ్జు ప్రభువు లార్డ్సుసభలో ప్రకటించెను.

ఫాసిజం ప్రస్తావన వచ్చేసరికి బెవ్ఫర్డ్జు ప్రభువు ఇట్లనెను: "సెలుపల ఫాసిజమును నాశనం చేయడానికి పోతూ, దానిని లోపలికే తెచ్చుకుంటున్నాము. నిర్బంధ మిలిటరీసేవ, నిర్బంధ పారిశ్రామికచర్య, నిర్బంధంగా ఆస్తులను వశపఱచుకోవడం, వివరణలేక వ్యక్తులను నిర్బంధంలో వుంచడం ఇత్యాది ప్రభుత్వ చర్యలు ఫాసిజమును దేశంలో ప్రవేశపెడుతున్నవి. యుద్ధసమయంలో చెప్పినమాటలను శాంతివచ్చేసరికి బ్రిటన్ పాటించడంలేదని మార్షల్ స్టాలిన్ గ్రహించాడు. అందుకనే చిన్న రాజ్యాలపై మాకుదులో అతడు నెనకా ముందు చూడడంలేదు. అతడు క్రైస్తవ ఆదర్శములను నిశ్చయించడు. అతనికి మార్గదర్శకులు కావలసిన బ్రిటన్, అమెరికాలు ఇంతవరకు ఆపని చేయనేలేదు."

బెవ్ఫర్డ్జుప్రభువు ప్రసంగం పెద్ద అబద్ధాల పుట్టయని, స్వకపోల కల్పితమని బ్రిటిస్ ఫీడ్జు ప్రభువు ప్రకటించెను.

ఎనిపీటోకుపై జపాను విమానదాడి

వాషింగ్టన్, మార్చి 9:—

మార్షలు దీవులలోచేరిన ఎనిపీటోకు దీవిని అమెరికనులు ఆక్రమించారు. అమెరికనులు ఆక్రమించిన పిమ్మట నేటికి జపాను విమానాలు మొదటిసారిగా యీ దీవి మీద విమాన దాడి జరిపెను.

ఇటలీ నౌకల స్థితిగతులు

యథాతథమని చర్చిల్ ప్రకటన

లండను, మార్చి 9:—

ఇటలీ నౌకల ప్రస్తుత స్థితిగతులందు మార్పులేకుండవలెనని చర్చిల్ నేడు కామన్స్ సభలో ప్రకటించెను. బ్రిటను, అమెరికా లేక ఇటలీ నౌకలను పంపిణీ చేయవలెనని చర్చించిన సంగతి వాస్తవమేనని, ఇటలీనౌకల భవిష్యద్గతివిషయమై ప్రెసిడెంటు రూజువెల్టు అన్నట్లు సంప్రదింపులు కొన్ని ఇదివరలో జరిగినది నిజమేనని చర్చిల్ తెలియజేసెను.

అరేబియా - పర్షియా వివాదం

సహస్‌పాషా జోక్యం

కైరో, మార్చి 10:

సౌదీ అరేబియా పెర్షియాలకు ఏర్పడిన తగాదాలో కావలిస్తే తాను మధ్యవర్తిగా వుంటానని ఈజిప్టు ప్రధాని సహస్‌పాషా పెర్షియా ప్రభుత్వానికి తెలియజేసెను. యుక్కాలో ఒక పర్షియన్ యాత్రికునికి మరణదండన విధింపుయత్నంగా తగాదా ఏర్పడింది.

ఆర్జెంటైనా అధ్యక్షతకు రామరెజ్ రాజీనామా

మాంటెవిడియో, మార్చి 9:—

ఆర్జెంటైనాఅధ్యక్షుపదవిని నేడుజనరల్ రామరెజ్ విరమిస్తాడని తెలియవచ్చింది ఇదివరకు కర్నల్ పెరాన్ సేనానికి తానఅధ్యక్షోధికారాలను అప్పగించినారని విని వుంటిమి.

స్పెయిన్‌తో సమాధానం

వాషింగటను, మార్చి 9:—

స్పెయిన్‌తో మిత్రమండలి సంప్రదింపులు సఫలంకాగలవనే తెలుస్తున్నది. ఇటలీనౌకలను తన అధీనంలోని రేవులలోనుండి స్పెయిన్ విడుదల చేస్తుందని అధికారవర్గముల ద్వారా తెలియవచ్చింది. (రాయిటరు)

ప్రభుత్వంవారి పత్తికొనుగోలు

బొంబాయి, మార్చి 10:

పత్తిధరలను వ్యాపారస్తులు అనేక ఉపాయాలచేత పెంచకుండా నివారించుటకున్నూ, గవర్నమెంటుకు పత్తి అవసరం అయినప్పుడు కనిష్ఠధరల నిర్ణయ ప్రకారమే గవర్నమెంటువారు పత్తిని కొనగల్గుటకున్నూ గవర్నమెంటువారు ఇదివరలో ప్రకటించిన పత్తికొనుగోలు పద్ధతిని అమలుపరచదలంచి యున్నారని తెలుస్తోంది. జెల్లాపత్తికి పుట్టి 1 కి 400 రూపాయలు ధర కనిష్ఠ ప్రమాణంగా నిర్ణయించబడింది గనుక ఆధరకే బొంబాయి గిడ్డంగులవద్ద డెలివరీ ఇచ్చేపద్ధతిమీద గవర్నమెంటువారే కొనుక్కుంటారు. యింకా ఏవైనా ఇతర రకములపత్తి అయిన వాటికి మే రకమే ఉండి కనిష్ఠధరల ప్రమాణమును బట్టియే గవర్నమెంటువారు కొనుక్కుంటారు. కరాచీలో పత్తిజట్టిరకం 4 మణుగుకు 1 కి 46 రూపాయిల చొప్పున ఉన్నట్టయితే ఆ రేటుకే గిడ్డంగులవద్ద డెలివరీచేసేపద్ధతిని గవర్నమెంటువారు కొనుక్కుంటారు. లేదా తత్తుల్యమైన ఇతర రకాల పత్తికి నిర్ణయింపబడిన కనిష్ఠధరల ప్రకారమును ఇచ్చి కొనుక్కుంటారు. జట్టిదారేటుగాని, కనిష్ఠధర ప్రమాణం గాని, ఈ రెండింటిలో ఏదీతక్కువగా వుంటే దాన్నే గవర్నమెంటువారు అనుసరిస్తారు.

అ. ప్రె.

లండనులో టాగూరు స్మారకసంస్థ

లండను, మార్చి 9:

లండనులో టాగూరు స్మారకసంస్థ స్థాపించు ఉద్దేశ్యం ఉన్నదనిన్నీ ఇప్పటికిన్నీ ప్రైవేటుపాలయమున యుండే కవుల గ్రహాలతోపాటు టాగూరుగారి విగ్రహం కూడా పెట్టవలెనను అభిప్రాయం కూడా ఉన్నదనిన్నీ టాగూరు సొసైటీ అధ్యక్షుడు శ్రీ పి. బి. సీలుగారు తెలిపారు. భారతీయ విద్యాసంస్థ గూర్చి లండనులో ఉపన్యాస మిస్తూ నుడివిరి.

రాయిటరు.

అరకాను యుద్ధం

ఢిల్లీ, మార్చి 9:—

మాయూకొండలలో నిన్న యుద్ధసంబంధమేమీ లేదు.

మాంగ్డాకు దక్షిణంగాఉన్న ఒకగ్రామం మీదకు సముద్రతీరమునుండి మిత్రసేనల యుద్ధనౌకలు ఫిరంగులను కాల్చెను.

టుండాకద్దనగా మాంగ్డా-బుగడాంగు రోడ్డుమీద జపానుసేనలు దండెత్తివస్తే వెనుకకు తరిమివేయబడెను.

కాలడానునది లోయలో జపానుసేనలతో మిత్రసేనలకు సంఘర్షణ జరుగుచునే యున్నది. కియాక్టాకు యీశాన్యంగా ఒకనదిని మనసేనలు దాటెను. జపాను సైనికులు ఎరురుదాడి జరిపినప్పుడు తరిమివేయబడిరి. చిన్‌కొండలలో లోయపీకొండకద్ద జపానుసేనలు మకాము చేసెను. ఆ మకాము చుట్టును పెద్ద ఆవరణను ఇనుపముండ్లతీగెలతో మిత్రసేనలు నిర్మించెను వారికి తాగుటకు మంచినీళ్లు లభించకపోవుటవల్ల వారు యీ ఆవరణ ఛేదించుకొని పారిపోయిరి.

S. S. S.

మీ డబ్బుయొక్క ప్రయోజనమును
మీ భవిష్యత్తుకు గాని
మీ బిడ్డలకు గాని

అక్కరకు వచ్చునట్లు భద్రంగా వుంచుకోదలచుకుంటే

ఇపుడే ఆదా చేయండి.

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు కొనండి.

క్రిమియా మీదకు రష్యను దండయాత్ర

టార్నాపోలు రైలుమార్గం రష్యనులు ఆక్రమించారు

బర్లిను, మార్చి 9:

క్రిమియా ద్వీపకల్పము మీదకు రష్యను సేనలు దండయాత్ర సాగించిన వనియు, క్రివాయిరోగ్ నుంచి నైరృతిగా వచ్చుచున్న రష్యనుసేనలు కెర్సివద్ద జర్మను సేనలతో పోరాటము సాగించినవనియు, నేడు జర్మను ప్రభుత్వము ప్రకటించెను. పెషెటోవ్కాకు దక్షిణంగా ఉన్న ద్వెనిగోరోడ్కా ప్రాంతంలోను, యాంపోలు కనైరృతిగాను రష్యనుసేనలు అపారముగా వచ్చి అనేకప్రదేశాలలో ముందంజ వేయుచున్నవి. కాని జర్మనులు చాలా తీవ్రముగా ప్రతిఘటించుచున్నారని జర్మనప్రకటనలో కలదు.

జర్మనుసేనల దుస్థితి

మాస్కో, మార్చి 9:—

ఒడెస్సా-లోవ్ రైలుమార్గములో టార్నాపోలుకు, ప్రోస్కురోవుకు మధ్యనున్న భాగమును రష్యను సేనలు వశపరచుకొన్నవి. ఇచటి జర్మను సేనల స్థితి చాలా ఘోరంగా ఉంది. జర్మనుల టాంకులకు పెట్రోలు లేదు. విమానాలనుండి క్రిందకు పెట్రోలు డ్రమ్ములను జర్మనులు క్రిందపడవేయుచున్నారు. ఈ విధంగా క్రిందపడవేయబడిన పెట్రోలు డ్రమ్ములు కొన్ని రష్యనులకు చేజిక్కినవి. ప్రోస్కురోవుకు ఉత్తరంగా 20 మైళ్లలో నున్న స్టారోకోన్ స్టాంటినోవ్ చాలా ముఖ్యమైనది. ఇచట అనేక రస్తాలు కలియుచున్నవి. ఇదిషెపెటోవ్కా-ప్రోస్కురోవ్ రైలుమార్గ సమీపములోనున్నది ఇంస్సెటెట్సు అనేనదిని రష్యనుసేనలు దాటినవి. 6 రోజులలో 32 మైళ్లు ముందుకుపోయి నికోలాయేవు ప్రాంతంలోని ముఖ్యపట్టణమగు నోవీబుస్గ అను పట్టణమును, కాజాంకా అనే పట్టణమును 200 గ్రామాలను రష్యనులు ఆక్రమించిరి. డోలిన్‌స్కాయానుంచి నికోలాయేవు వరకు పోయే రైలుమార్గమును రష్యనులు భేదించిరి. ఈ రైల్వే లైను నీపరువలయము మీదుగా బుగ్ నదీ ముఖద్వారము వరకు పోవుచున్నది. రష్యనుల వశమైన కాజాంకా పట్టణము నికోలాయేవుకు యీశాన్యంగా 80 మైళ్లలో వుంది.

ప్రోస్కురోవునుంచి మాడు ముఖాలుగా రష్యనుసేన పోవుచున్నది. నిన్నటి దినం రష్యనుసేనలు బుగ్‌నది ఎగువ భాగంలో ఆ నదిని దాటెను. ఈ రణరంగమంతయును బురదమయంగాఉంది. అయినప్పటికీ రష్యనుసైనికులు అద్భుతంగా పోరాడి ముందుకు పోతున్నారు. ఒకసారి ఒకవైద్య చికిత్సల మోటారులారీ బురదలో చిక్కుకొన్నది. దానిలోనిసర్జనున్నూ ఇతర డాక్టరులున్నూ అందులోని సామానులను సంచులలో కెక్కించి కొన్నిమైళ్లదూరము మోసికొని నడచిపోయిరి.

టార్నాపోలు నగర పోరాటం

టార్నాపోలు పట్టణ పరిసరములలో ఇప్పుడు పోరాటం జరుగుతోంది. టార్నాపోలునగరంలోనికి కూడా కొన్ని రష్యను సేనలు చొరబడినవి. ఆ నగర వీధులలో కూడా యుద్ధం జరుగుతోంది.

వినిట్సా ప్రాంతంలోని ఒక ముఖ్యపట్టణమగు ఉలనోవ్ రష్యనులు ఆక్రమించారు.

క్రిపావ్కా అను రైలుస్టేషను కూడా రష్యనులవశమైనది. 8 వేలమంది జర్మనులు హతులైరి.

అన్నిరంగాలలోను మార్చి 8 తేదీని, జర్మనుల తాలూకు 87 టాంకులు 50 విమానాలు ధ్వంసమైనవి.

ఇంగ్లండుకు పీటర్ రాజు రాక

లండను, మార్చి 10:—

యుగోస్లావియారాజు పీటర్ నేడు ఇంగ్లండుకు వచ్చెను.

మనవి

ఆంధ్రపత్రిక 1944 సం. క్యాలండర్లు, తోరణ సంకల్పం పంచాంగములు అయిపోయినందున ఇకవాటి అర్థనులు పంపలేము.

మేనేజరు,
ఆంధ్ర పత్రిక.

ప్రకటనలు

ఇందుమూలముగా తెలియజేయునది

దేవుని, 1944 సంవత్సరం మార్చి 1 వ తేదీన ఆంధ్ర దినపత్రికలో "సంగానుబ్బారాయుడు, పాత్రం ధర్మకర్త, దెజవాడ" అనే సంతకముతో ప్రచురింపబడిన ప్రకటనలు సర్వాబద్ధములు. సదరు సుబ్బారాయుడుగారికి మతిస్థిమితము లేదు. ది 31-8-43 వ తేదీ దస్తావేజు వెల్లనిదై యున్నది. 22-9-43, 4-10-43 తేదీలు గల ఆంధ్రపత్రికలలో నేను ప్రచురించిన విషయములను గమనించి మహాబాగ్రామములోని భూములను గాని మరియే ఆస్తులను గాని యెవరున్నూ విక్రయములు మొదలగు ఎట్టి అన్యాక్రాంతములున్నూ సదరు సుబ్బారాయుడుగారి వలన జరిగించుకొనగూడదు. అలా జరిగించుకొనేవారు నేను జరుపబోవు కోర్టు వగయిరాలు చర్యలకు బాధ్యులయి నష్టపడగలరు.

బెజవాడ 4-3-44 | గుండా సుబ్రాయుడుగారిదత్తపుత్రుడు కృష్ణమూర్తి.

ఇందుమూలమున అందరకు తెలియజేయునదేమనగా

నాతండ్రిగారైన సుంకటూరుపల్లి, సుంకటూరు తా॥కా, పెదకాకాని గ్రామ కాపురస్థుడున్నూ, కొల్లిపర వెంకటరత్నంగారి కుమారుడు రామస్వామిగారు నన్ను ఎంతమాత్రం బద్ధపరచజాలని ఋణములను దుర్వినియోగము నిమిత్తంచేయుచున్నారు. నష్టపరచుచున్నందున ఆయనతో నేను కలసియుండుటకు యిష్టములేక 24-12-43 తేదీనుండి ఆయనయున్నూ, నేనున్నూ విభక్తులమనినీ, ఆయన చేయు ఋణములకు నేను గాని, నా తాలూకా జాయింటుకుటుంబ ఆస్తిలోని భాగముగాని జవాబుదారి కాజాలనిన్ని రిజిష్టరునోటీసు యిచ్చియున్నాను. కాబట్టి ఆయనకు అప్పు యిచ్చువారుగాని, ఆయనతో ఇతరత్రా వ్యవహరించువారు గాని, ఆయన స్వంత జవాబుదారినిన్ని, ఆయనభాగపు ఆస్తిని మాత్రం చూచుకొని వ్యవహరించవలెనే గాని వేరుకాదు. ఆయన చర్యలు ఎప్పటికిన్ని నన్ను యెంతమాత్రం జవాబుదారు చేయజేరవు.

కొల్లిపర వెంకటరత్నం,
నరసరావుపేట, 7-3-1944.

బిడ్డ ఆరోగ్యం
తల్లి ఆరోగ్యంపైన ఆధారపడివుంటుంది..

తన బిడ్డను పోషించి పెంచవలసినది, బిడ్డకు బలము, చైతన్యము కలిగించవలసినది తల్లి గనుక, బిడ్డ ఆరోగ్యం తల్లి ఆరోగ్యంపైన ఆధారపడివుంటుంది. శాంతిఅశోకను ఇచ్చి తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి. శాంతి అశోక ఆరోగ్య పోషకపదార్థములుగలఉత్తమ టానిక్.

శాంతి అశోక
ఉత్తమ గర్భాశయ రోగనివారిణి
శాంతి కుటీరం
తణుకు - పశ్చిమ గోదావరి జిల్లా.
సోల్ ఏజెంట్లు :- శ్రీ కృష్ణా జనరల్ స్టోర్స్, తణుకు.

GAK-9-76

గంటల పంచాంగం

స్వభాను సం॥ ఫాల్గుణ బ॥ ప్రథమ 1944 సం॥ మార్చి 11 శనివారం

శ॥ ప్ర ఉ 7-51 ఉ ఉ 9-5 వర్జ్యం సా 6-15 ల 8-0 కు.

బ॥ ద్వితీయ మార్చి 12 ఆదివారం

ఆ॥ ద్వ ఉ 9-31 హ్ర ఉ 11-16 వర్జ్యం రా 7-54 ల 9-37 కు.



ఆంధ్రపత్రిక
స్వభాను సం॥ ఫాల్గుణ బ॥ ప్రథమ
శనివారము

మనధర్మం

మాతృశ్రీ కస్తూరిబాయి నిర్యాణానికి ఆసేతు హిమాచలం యావద్భారత భూమి పరితపించింది. భారతీయులే గాక, ప్రపంచంలో నలుమూలలనుంచి ప్రాజ్ఞులనేకులు గాంధిమహాత్ముడికి సాటి భూతులందజేశారు. ద్వంద్వములకు అతీతుడైన మహాత్ముని వంటివారిచే అశృతర్పణం స్వీకరించిన కస్తూరిబాయి చరితార్థ. ఆమె జీవిత మొకత్యాగీతం. వసుంధరే కుటుంబంగా గలవాడు ఉదారచరితుడైన మహాత్ముడు. ఒక విధంగా యోచిస్తే మహాత్ముని కంటె కూడా కస్తూరిబాయి ఔదార్యశాలి యేమో అనిపిస్తుంది. గాంధిజీ తన జీవితంలో సాధించదలపెట్టిన మహోన్నత ఆదర్శాలకొన్ని వున్నవి. అంతవరకు మహాత్ముని కర్మ సకామమే.. కస్తూరిబాయి జీవితంలో అట్టిది కూడా లేదు. పతి అడుగుజాడల ననుసరించి ప్రవర్తించడమే, సతీత్వ నిర్వహణమే ఆమె జీవితాశయం. మహాత్ముని కోసం కస్తూరిబాయి తన వ్యక్తిత్వాన్ని మరుగుపరుచుకొన్నది. ఇహమే కాదు పరం కూడా ఆశక్తి తోడిదే అని రూఢి చేసుకొన్నది. ఈ త్యాగం, ఈ నిష్కామయోగం అనన్యసామాన్యం. భారత నారీలోకంలో తప్ప తక్కిన మానవ సంఘంలో ఇట్టి సాదృశ్యం సాధారణంగా దుర్లభం. అందు చేత నే కస్తూరిబాయి ఆధునిక భారతవర్షంలో ఆదర్శమహిళగా పరిగణించబడింది.

అట్టి సుశ్లోకురాలు, అట్టి సుగుణరాశియొక్క స్మారకచిహ్నాన్ని సముచితంగా ప్రతిష్ఠించడం కంటె భారతీయులకు పరమపవిత్రమైన కార్యం మరే ముంటుంది? దేశం మొత్తంమీద 75 లక్షల రూపాయలను పోగుచేసి, రాగల అక్టోబరు నెల మహాత్ముని 75 జన్మదినోత్సవ సందర్భంలో వారికి కానుకగా సమర్పించటానికిన్ని, ఈ ద్రవ్యం భారత స్త్రీల విద్యాభివృద్ధులకు వినియోగపరచటానికిన్ని, సర్ యస్. రాధాకృష్ణన్, నరోజీ నాయుడు, విస్లా, ఠాకుర్ దాస్ మొదలైనవారి నాయకత్వంలో ధర్మకర్తలుగా పుంటే ట్టన్నూ నిర్ణయించి, మూలధ్యాప్రభృతులు నిరాశాలు అర్థిస్తున్నారు. గమనించవలసినదే ఈ విధి అనుకున్నంత కంటె అధికంగా సమకూర్చబడుతుందనడానికి ఓ విధమైన అనుమానమూ లేదు. ఆంధ్రదేశం ధర్మనిర్వహణంలో ఏమాత్రం వెనుకబడదని నమ్ముతున్నాము.

మాక్స్‌వెల్ నిష్క్రమణ

ఎందరో రావచ్చు; ఎందరో పోవచ్చు. వ్యక్తుల రాకపోకల్లో ఎన్నిమార్పులు జరిగినా భారత ప్రభుత్వంమాత్రం మార్పులేకుండా అవిచ్ఛిన్నంగా జరిగిపోతుంది అందుచేత, పరప్రభుత్వం పూర్తిగా తొలిగిపోయ్యేవరకు హోంమెంబరు పదవినుంచి మాక్సువెల్‌గారు నిష్క్రమిస్తున్నారన్నా, మూడీగారు వారిస్థానే ప్రవేశిస్తున్నారన్నా భారతప్రజలు కుందవలసిందిగాని, ముదమందదగిందిగాని ఏమీలేదు. హోంమెంబరు పదవికి భారతీయుణ్ణి నియమించక పోవటం కొరతగా భావించేవారుండవచ్చు. కాని, ప్రభుత్వవిధానం పూర్తిగా మారనంతవరకు రాజప్రతినిధి కార్యనిర్వాహకవర్గాన్ని యావత్తూ భారతీయులతో నింపినప్పటికీ ప్రయోజనం శూన్యమని మా నమ్మకం.

మాక్సువెల్‌గారిని గురించి మాత్రం ఒక్కమాట చెప్పక తప్పదు. భారతప్రభుత్వం ఏర్పడిందే మొదలు ఎందరెందరో ఆంగ్లేయులు హోంమెంబరు పదవిని నిర్వహించారు. కాని, సర్ రెజినాల్డ్ మాక్సువెల్‌గారి హయాంలో వలె నాయకులను నిర్బంధంలో పుంచి, వారిమీద ప్రభుత్వం నిరంతరదుష్ప్రచారం సాగించడం ఇదివరకెన్నడూ జరిగివుండలేదు. ఇంతకంటె కూడా విచిత్రమేమంటే, దేశనాయకుల నిర్బంధంవల్ల భారతదేశం సర్వవిధాలా సంక్షోభించి పోతుండగా సర్ రెజినాల్డు మాక్సువెల్‌గారి మధ్యనే భారత శాసనసభలో మాట్లాడుతూ 'కాంగ్రెసు నాయకులు నిర్బంధంలో వుంటేనేమాయె' దేశంలో ప్రతిస్తంభన అనేది ఎక్కడ వున్నది?' అని సగర్వంగా చెప్పకున్నాడు! జాతీయనాయకులను కారాగారాలపాలు జేసి, పోలీసు రాజ్యాన్ని సుప్రతిష్ఠితం జేసినానని, సర్ రెజినాల్డు మాక్సువెల్‌గారు లోలోన సంతోషించవచ్చు. రాజ్యాంగ పరమైన అందరకూ లభ్యపడేది కాకపోయినప్పటికీ, కనీసం సౌజన్యమైనా కనిపించవద్దా?

కీ॥ శే॥ కస్తూరిబా

శ్రీ దేవదాసుకు శ్రీపరోజినీదేవి వ్రాసిన లేఖ

న్యూఢిల్లీ, మార్చి 9:—

కీ॥ శే॥ కస్తూరిబాయి గాంధి కొద్దిగంటలకు పోతుందనగా పరోజినీదేవిగారు దేవదాసు గాంధీగారికి వ్రాస్తూ ఇలా చెప్పెనట:- "ఈ సమయంలో ఎవరు ఏం చెప్పగలరు? తన జీవితపరిణామాలలో ఎల్లా హృదయవిదారకమైన దృశ్యమును చూచి ఓర్చుకొనుచు ఉన్న ఏకాంతమందున్న ఆవామకస్తూరి గురించే జాతియంతయు ఆలోచించుచు ప్రార్థించుచూరు ఉంటుంది. 'చాలా అంటే నాకు ఎంత ఆనందం నీకు తెలుసును. కార్యసంపన్నమై, బాధపడుతూన్న ఆవిడ ఆత్మ మృత్యువేదన బారినుండి త్వరలో విముక్తి జెందు, భారత వీరనారీమణి అనంతపథంలోకి ఎగిసి సముచిత స్థానమాక్రమించగలదని ప్రార్థిస్తున్నాను. ఈ జన్మలోనే జన్మజన్మాంతరాలలోనూ నేను ఆమెను ప్రేమిస్తూనే ఉంటాను". (అ ప్రే.)

చిమూర్ కేసు తీర్పు

జస్టిస్ పురా నాగపూర్నిర్, జస్టిస్ కిన్కెగారు మార్చి, 10 చిమూరు 2 కేసులలో ఒక అపీలులో తీర్పునిచ్చారు. అప్పీలు చేసిన 26 మందిలో 4 గురిని వదలివేసి, 11 మంది అపీలును కొట్టివేశారు. వారికి మరణశిక్షను ఖరారుచేసి, యావజ్జీవ శిక్షను విధించారు. ఇద్దరికి మరణశిక్ష భాయపరిచారు. ఈ ఇద్దరి జడ్జిలు విరుద్ధమైన తీర్పుల నిచ్చుటచే, మిగిలిన 18 మంది కేసుల తీర్పును మరో జడ్జికి పంపుతారు. అ. ప్రే.

అఖిలభారత ఉత్పత్తిదార్ల మహాసభ

నాగపూరు, మార్చి 9 —

మార్చి 18, 19 తేదీలలో సర్ యం. విశ్వేశ్వరయ్యగారి అధ్యక్షతన క్రింద జరుగు నాగపూర్ అఖిలభారత ఉత్పత్తిదార్ల వార్షిక మహాసభకు మధ్యభారత్ గవర్నరుగారు ప్రారంభింతురు.

దేశచరిత్రవై విశ్వవిద్యాలయాల చిన్నచూపు

సమగ్రాంధ్రచరిత్రనిర్మాణమునకు కొన్ని సూచనలు

ఆంధ్రచారిత్రక సభలో శ్రీ నీలకంఠశాస్త్రిగారి అధ్యక్షోపన్యాసము

సుంటూరులో నిన్నటి (11 వ తేది) సమావేశమైన ప్రథమ ఆంధ్ర చారిత్రక మహాసభకు అధ్యక్షులు వహించి, శ్రీ ఎ. నీలకంఠశాస్త్రిగారు ఇట్లు ప్రసంగించిరి.—

ఆంధ్రదేశములో ఇదింద్రథమముగా జరుగుచున్న ఈ మహాసభకు అధ్యక్షులు వహింపుటకు పిలవబడినదిగా నన్నుకోరి నిర్వాహకులు నా కొక గొప్ప గౌరవ మన్మానము చేయుటయే కాక, నన్ను తిరిగి తమకుంపులోనికి కలుపుకొని ఏవేవో కొన్నితరములక్రిందట మా తాతముత్తాతలు విధిలేక అరవ దేశమునకు వలసవెళ్లి అచటలయిన దక్షిణ దేశములో స్థానపరమేశ్వరచుకొన్న ఆ పాతచరిత్రను నాకు ఒక్కసారిగా జ్ఞాపకముచేసినారు. కాని, వారు నాపైన పెట్టిన ఈ పనిమాత్రము చాలా కష్టసాధ్యమైనది. అయినప్పటికిని దీనికవకాశమైన ప్రజ్ఞానిక, ఆర్థిక సహకార మంతయు సర్వసిద్ధముగా తప్పక సమకూడగలదని నిర్వాహకులు నాకు భరవసాయిచ్చినందున కల్లనే సే పనికి పూనుకొనవలసివచ్చినది. ఈ పరిస్థితులలో, ఇటువంటి ఒకగొప్ప కార్యమునందు, నాపాలబడిన ఒక వంతును నిర్వహింప నిరాకరించుట భావ్యముకానని నాకు తోచినది.

చరిత్రకు దుర్గతిపట్టిన ఈదుర్దినములలో,—ప్రపంచమును సర్వాంగీణముగా ఆక్రమింపజూచుచున్న ప్రస్తుత మహాయుద్ధ ఫలితముగా ఏర్పడిన పుంప్రవృత్తిలో తగిలొక్కని విజ్ఞానసంస్కృతులు మానవజీవితమునుండి పూర్తిగా మటుమాయమైపోయి ఈ విపరీతపురోగులలో ఆంధ్రచరిత్రను, ఆంధ్రవిజ్ఞానసంస్కృతులను పరిశోధించి పునర్వికాసమునకు తెచ్చుటకై మన మీ మహాసభను జరుపుచున్నాము. పాశ్చాత్య దేశములందు, 1939 లో ఈ యుద్ధము ప్రారంభ మగుటకుముందు, అధ్యేతదయ కొంకులయిన పెద్దలందరు సమకలిసి పరిశీలనచేసి, శాస్త్రీయాభివృద్ధి వల్ల మానవజాతిలోని నైతిక పరిమాణములత్రోసిరాజు చేసినదనియు, చరిత్రలోను, వేదాంత విద్యలోను, సాంఘిక కళలలోను పునశ్చ నెనుకటికంటె ఉదారముగా పరిశోధనలుగావించి తిరిగి సమానస్థాయికి తీసికొనివచ్చుటకు గట్టి ప్రయత్నములు చేయవలసి యున్నదనియు ఒక నిర్ధారణకు వచ్చిరి. ప్రస్తుత యుద్ధసంరంభము చెల్లనిదనెడుటనే మరల ఆ అభిప్రాయముల పొడసూపకపోవు. మానవజాతిని మారణహోమములో పేల్చి నాశనముచేయువారికంటె మానవజీవితములను మధురమోహనములుగాను, ఆనందకందములుగాను చేయగలవారే ఉత్తమోత్తము లని రూఢి కాకమానదు. ఇంచుమించు కడచిన నూరేండ్లుగా పశ్చాత్య సంస్కృతి వ్యవహారములందు అనావృతిపాలయి, పూర్తిగా మరుగుపడిపోయిన మనము నేడు శాస్త్రీయ, సాంకేతికాభివృద్ధిలో ముందడుగు వేయుటకు అత్రప్రపడుచున్నాము. మన విశ్వవిద్యాలయములందు ఈ శాస్త్రములపైనను, సాంకేతిక విద్యలపైనను మోజు ప్రబలిపోయి, మామూలు పరిశోధనలు బొత్తిగా దాపేసింపబడి ప్రమాదముపాలగుచున్నవి. డిగ్రీపరీక్షలకు చరిత్ర విషయములను తీసుకొని చదువుచున్న విద్యార్థుల సంఖ్యయు, ఈ పాఠ్యవిషయములకై ఉన్నతతరగతులలో తగినంతమంది అధ్యాపకులను నియమించి నిర్వహించుటకు మన చిన్న విశ్వవిద్యాలయములు లక్ష్యము చేయకుండుటయు, ప్రభుత్వకళాశాలలలోను, విశ్వవిద్యాలయములందున వేదాంత విద్యాధ్యయన పరిశోధనలకు పట్టిన దరిద్రయు సుప్రసిద్ధులైన పండితులే. వాని నింకను విపరీంపవలసిన పనిలేదు. విశ్వవిద్యాలయములకు చరిత్రంత ఇబ్బు లేకపోవుటకూడ ఈ పరిస్థితులకు ఒక వేళ కారణమయియుండినను ఉండవచ్చును. సాంకేతికవిద్యలు వారికి తప్పని సరిగా కనిపించి యుండవచ్చును. కాని యిది చరిత్ర, వేదాంత విద్యల అధ్యయనములోని విలువనుగురించి యు ప్రత్యేకముగా గారికి గల దురభిప్రాయములకును, లేక లేమి భావ కల్పనలకును సూచకముగాన్నదనుటమాత్రము రూఢి.

భారతదేశ చరిత్రాధ్యయనము ఇప్పుడిప్పుడే ఆరంభమైనదనవచ్చును. దాదాపు 40 సంవత్సరములైనను చెప్పుకోదగిన ఫలితములు కలుగలేదని అదిచరిత్ర విద్యార్థుల అతృప్తి పండకక్కరలేదు. ఇంతవరకును ఈ పని తృప్తికరమైన పరిస్థితులలో జరుగలేదు. ఈ పనికి పూనుకొన్న పండితులుకూడ రకరకమైనవారుగా ఉన్నారు. ఇతర ఉద్యోగ నిర్వహణలలో బాలకష్టులుమీద ఈ పనికి నియమించ సంధానపరచవలసి వచ్చినది. మన విశ్వవిద్యాలయములలో ఈ విధముగా నియమించిన పరిశోధన ఆరంభిస్తే 40 ఏండ్లు అయినది. ప్రభుత్వము వారి ఆర్కియాలజికల్ (ఆర్క) శాఖవారు అనేకమంది ఎంపికచేసి గవర్నమెంటువారి ఆర్క శాఖవారి పరిశోధనలకు సరిచేసి పైన సంగ్రహముగా తెలిపినారు. పైగాను గవర్నమెంటువారి ఆర్క శాఖవారుకూడ కొంతపురోగమి, ఆర్కియాలజికల్ పరిశోధనలలో చక్కిణ హిందూదేశము మిక్కిలి ఉపేక్షపాలైనది.



నాగార్జునకొండ, అమరావతి, పెరుంబుదూరులలోని భూగర్భ పరిశోధనలను తప్ప మిచ్చి ఇంకేమియు ప్రాధాన్యతకు రాగలిగిన పనులు జరుగలేదు. గోలీస్తూపపరిశోధన ఆశాఖవారిపై ఏతీరున బలవంతముగా మోపబడినదో అదొక పెద్ద కథ. దానిని తలచుకొన్నచో ఏడుపు వచ్చును. శాసనపరిశోధనలలో మాత్రము నిజముగా కొంతపని జరిగినది. ఉన్నంతలో అది గుణములోకూడ చెప్పుకోదగినదిగానే యున్నది. ప్రకటింపబడియున్న నివేదికలలోను, శాసనములలోను అక్కడక్కడ కొన్ని పొరపాట్లు ఉండిన ఉండవచ్చును. ఇటువంటివిలో అటువంటివి తప్పవు. ఈ విషయములో రావుబహాదూరు సి.ఆర్. కృష్ణమాచార్యులుగారు చేసిన సేవ మరువరానిది.

కాని ఒక్కసంగతి. శాసన మూలముల ప్రకటన బహు నెమ్మదిగా జరుగుచున్నది. ప్రకటితము లైయున్న శాసనముల సేకరైనను పండితులు చూచుకోవలె నన్నచో ఆ శాఖవారు తిరిగిన్ని సౌకర్యము లిచ్చుట లేదు. ఇది చాల శోచనీయము. ప్రజల పొమ్ముతో సేకరించిన ఈ జాతి రికార్డులను అవసరమైన ప్రజలకందరికిని చూచుకొనుటకు అందుబాటులో పెట్టవలసిన ధర్మము ఆ శాఖవారిపైన ఉన్నది. నామట్టుకు నాకే వగ్గరలోఉన్న ఈ మిత్రులకంటే దూరములోఉన్న డెల్హి ఇండియా దీవులు, ఫ్రెంచి ఇండోచైనాలలోని అర్క శాఖవారే నాపనికి సర్వవిధముల ఎక్కువగా తోడ్పడుచువచ్చిరి. ఈమాట చెప్పవలసి వచ్చినందుకు నాకు చాల విచారముగా నున్నది. కాని, నిజమేమి అంతే.

భారతదేశచరిత్ర పరిశోధనలు చిరకాలముగా విదేశీయుల చేసులలో జరుగుచున్నవని కూడ, ఈ భారతదేశ చరిత్ర పరిశోధనలు భారతీయులే స్వయముగా జరిపి, లేక చరిత్రను వ్రాయవలసిన సమయ మాసన్నమైనదనియు ఇప్పుడిప్పుడే మనవారి గుర్తుకు వచ్చుచున్నది. సక్రమమైన పరిశోధనలను, చరిత్ర లేఖనమును మనవారు చాలమంది ఉద్యుక్తులవుచున్నారు. సంపుటుల తర్వాతి సంపుటములు బయలుదేరుచున్నవి. ఇందులకై అనేక రాష్ట్రములలో చారిత్రక పరిషత్తులు స్థాపింపబడినవి.

చారిత్రక విషయములో ఇతరరాష్ట్రములందు గలిగిన ఈ ఉద్యోగము శ్రీ మాడేమంచి రామారావు గారిని కొంచెము కదలించినది. ఆంధ్రుల చరిత్రను, ఆంధ్రుల సంస్కృతిని సాకల్యముగా పరిశీలించి, గ్రంథరూపమున వానిని ప్రకటించుటకు వారు సంకల్పించినారు మిత్రులందరి తోడ్పాటును కోరుచున్నారు.

ఆంధ్రుల చరిత్ర భారత వర్షములోని తక్కిన రాష్ట్రాలవి చరిత్రకును తీసిపోదు. ఆంధ్రుల ప్రశస్తి మట్టిమొదట ఐతరేయ బ్రాహ్మణములో కనిపించుచున్నది. ఆంధ్రులు సామ్రాజ్యము తెలిసినవారు. ఆంధ్రుల చరిత్ర బ్రహ్మాండమైనది. దాని నెవరును ఇంతవరకు సమగ్రముగా వ్రాయలేదు. రాష్ట్రపరిధులుగా విభక్తమైన ఆంధ్రచరిత్రను సమగ్రముగా వ్రాయుట ఒక్క వ్యక్తివల్ల అవు పనికాదు. దీని నిర్వహణమునకు ఎన్నో శాసనములు, ఎన్నో వాఙ్మయము, ఎన్నో చారిత్రకావశేషములను తీవ్రముగా పరిశోధింపవలసియున్నది. అంతమంది పండితులు చేరి సమష్టిగా ఒక పరిమత్తు స్థాపించి పూనుకొన్నచో ఈ పని సులభసాధ్యమగును. ఈ పనికి మీరందరును తోడ్పడుదురని నమ్ముచున్నాను.

ఈ పనికి మన మిప్పుడు ఓనమాలలో మొదలు పెట్టవక్కరలేదు. నిల్లరనిల్లరగా దీనిని సరించి యిదివరకే ఎంతో పని తప్పనలోనో, ఒప్పులతోనో జరిగియేయున్నది. ఆ పనులన్నిటికిని కారకులైన వ్యక్తులను, సంస్థలను ఒకసారి స్మరించుట నా బాధ్యతగా తలచుచున్నాను.

పనము తలపెట్టిన ఈ కార్యమునకు ఆధారభూతమైనవానిలో ముఖ్యమైనవి ఆర్క పరిశోధనలు, శాసన పరిశోధనలును. ఇందులో గవర్నమెంటువారి ఆర్క శాఖవారి పరిశోధనలకు సరిచేసి పైన సంగ్రహముగా తెలిపినారు. పైగాను గవర్నమెంటువారి ఆర్క శాఖవారుకూడ కొంతపురోగమి, పైగా ఆర్కియాలజికల్ పరిశోధనలలో చక్కిణ హిందూదేశము మిక్కిలి ఉపేక్షపాలైనది.

ఆంధ్రులు, పశ్చిమగల్లులలో ముఖ్యమైన పెక్కు పరిశోధనలు చేసినారు. వారి వార్షికనివేదికలలోను, ఇతర ప్రచురణలలోను, ముఖ్యముగా డా. పుట్టపర్తి శ్రీనివాసాచార్యులగారి సంపాదకత్వమున వెలువడిన తెలింగాణ శాసనములలోను ఆంధ్రుల చరిత్రకు అవసరమైన అనేక విషయములు ఉన్నవి. బటర్వర్తు, వేణుగోపాల కెట్టగార్లు ప్రచురించిన 'నెల్లూరు జిల్లా శాసనములు' ఆంధ్ర చరిత్ర విద్యార్థికి చాలతోడ్పడగలిగి యున్నది. మొకంజి, గ్రాను దొరగార్ల ఆపార కృషిఫలితముగా వెల్వడిన 'లోకల్ కిరికార్డులు'లో అమూల్యములైన విషయములు సుప్తములై యున్నవి. గత శతాబ్ది మధ్యలో కార్మికేల్ దొరగారి కోరికపై బుక్కపట్టణము రాఘవాచార్యులుగారు అనువాయన తెలుగులో ఆంధ్రదేశచరిత్ర నొకదానిని వ్రాసెను. అందులో కూడ అనేక ముఖ్య విషయములున్నవి. ఈరీతిగా ఒక్కొక్కటి చెప్పదోయినచో అంతుండదు.

ఇతర రాష్ట్రములలో వలెనే ఆంధ్రదేశములో కూడ ఈ 20 వ శతాబ్దమున సారస్వత రంగమున నూతన వికోదయమైనది పాశ్చాత్యుల విద్యాపద్ధతుల పలుకుబడి యెక్కువై, రకరకములైన రచనలకు మొదలుపెట్టినది. ఆంధ్రభాష, సారస్వతము, చరిత్రలలో అమోఘమైన పరిశోధనలు జరిగి, చక్కని విమర్శలు వెలువడినవి. ఈ విమర్శలకును, పరిశోధకవ్యాసములకును 'భారతి' పత్రిక ఆటపట్టయి, దోహదమిచ్చి అమూల్యమైన సారస్వతనేవ చేసినది. గురజాడ రామమూర్తి పంతులుగారి 'కవిజీవితములును', కందుకూరి వీరేశలింగము పంతులుగారి 'ఆంధ్రకవుల చరిత్ర' యును ఆంధ్రుల చరిత్ర, విజ్ఞానములను వ్యక్తపరచియున్నవి. చిలుకూరి వీరభద్రరావుగారి 'ఆంధ్రుల చరిత్ర' కూడ చాల అమూల్యమైనది. అదియే ఆంధ్రులచరిత్ర గ్రంథములలో మొట్టమొదటిది. వీరభద్రరావుగారి కృషి సర్వతోముఖమై ఆంధ్రుల ప్రశంసలందుకొన్నది. జయంతి రామయ్యపంతులు, రామట్టాజు లక్ష్మణరావుగార్లు కూడ ఈ ఆంధ్రుల చరిత్ర పరిశోధనలలో అమోఘమైన కృషి చేసినారు. ఆంధ్రసాహిత్య పరిషత్, పత్రికలు కూడ యథోచితముగా పాటుపడినవి. హైదరాబాదులోని లక్ష్మణరాయ పరిశోధక మండలివారు డా॥ రామారావుగారి చేత తెలింగాణా శాసనములను పరిశోధింపజేసి, ప్రకటించి గొప్ప పనిచేసినారు. రాజమండ్రిలోని ఆంధ్ర హిస్టారికల్ రిసర్చి సొసైటీవారు తమ పత్రికలద్వారా, ఇతర ప్రచురణల మూలముగాను అనేక పరిశోధనలుచేసి, ప్రకటించినారు. ఇటీవలనే ప్రారంభమైన 'జర్నల్ ఆఫ్ ఆంధ్ర హిస్టరీ అండ్ కల్చర్' పత్రికకూడ ఈ విషయములో చాల పాటుపడి పనిచేసినది. ఇక వ్యక్తులను వరుసవరుసగా చేర్కొనబోయినచో, ఈ చరిత్ర శోధనలో పాటుపడుచున్నవారు చాలమంది కలరు.

భావరాజు వెంకటకృష్ణరావుగారు, రాళ్లపల్లి సుబ్బారావుగారు, చిలుకూరి నారాయణరావుగారు, వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, కుందూరి ఈశ్వరదత్తుగారు, మాపాడు వెంకటరమణాచార్యులుగారు, కురుగంటి సీతారామయ్యగారు, కోరాడ రామకృష్ణయ్యగారు, మల్లంపల్లి సోమశేఖరశర్మగారు, మారెమండ రామారావుగారు, నేలటూరి వెంకటరమణయ్యగారు, పుట్టపర్తి శ్రీనివాసాచార్యులుగారు మొదలైన పెక్కుమంది యీ చరిత్రశోధనలో నిరంతర పరిశ్రమచేయుచు, ఆంధ్రుల ప్రతిభను వాటులకు మిక్కిలి తోడ్పడుచున్నారు.

ఈ వ్యక్తులను, సంస్థలను తోడ్పాటుగా తీసుకొని ఆంధ్రుల చరిత్రను సమగ్రముగా వ్రాయుటకు ఈ సభవారు పూనుకొని తప్పక చరితార్థులు కాగలరని నా నమ్మిక.

ఇంకొక్క సంగతి చెప్పి ముగించెదను. రచయితలలో దేశాభిమాన ముండరాదని నేను వాదించను. చరిత్రను వ్రాయబూనినవానికి ఈ దేశాభిమాన ముండుట ఒక సుగుణమని కూడ నేను వాదించను. కాని, ఆ దేశాభిమానము నిజమగు మట్టుకు మరుసపరచరాదు తనకు, తన ప్రజకు, తన అభిప్రాయములకు వ్యతిరేకముగా నున్నప్పటికిని పరే నిజములు దాచరాదు. ప్రాచీన చరిత్రను పళ్లు బెట్టుచున్నప్పుడు మనము దానిని హత్తుకొనుట్లుగానే పళ్లు బెట్టరలెను. దానిలోని ప్రజలాంశములను దుర్బలాంశములను, దానిలోని జయములను అపజయములను కూడ సమానముగా వివరించవలెను. వర్తమాన విషయములను భూతవిషయములలోని వెక్కించి చరిత్రను ప్రచారాంగముగా చేయరాదు. అట్లు చేయుట నీతికాలమున చాల ప్రమాదమునకు కారణము కావచ్చును. ఏ సంగతులను గాని పెక్కిపెట్టనంచు, సత్యాంశములను నిష్పక్షపాతముగా వెల్లడింపవలెను.

ఆంధ్రుల సమగ్రచరిత్ర నిర్మాణమునకు పూనుకొన్న మిత్రులందరును ఈ నా సలహాను తప్పక పాటించి, తదనుగుణముగా మన పని సాగింతురని నమ్ముచున్నాను.

90000 కార్మికుల సమ్మె

కార్డిఫ్, మార్చి 9:

వేల్స్‌లో బొగ్గుగని పనివారలు సమ్మె కట్టిరి. ఒక లక్షమంది కార్మికులలో 90,000 మంది పని నాగిపేసిరి.

వేల్స్‌బొగ్గు దేశంలోని యుద్ధపరికర నిర్మాణ కర్మాగారములకేగాక, ఖండాంతరాలకు రవాణా చేసే సరఫరా కాలన్నిటికి ప్రాణవాయువు.

బెజవాడ కాలేజీకి 3 సం॥ గడువు

ఆంధ్రవిశ్వవిద్యాలయ అకెడెమికు కౌన్సిలు తీర్మానం

సుంటూరు, మార్చి 10:

నేడు ఉదయం సుంటూరులో ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలరు శ్రీ లక్కరాజు సుబ్బరాయగారి అధ్యక్షతను అకెడెమికు కౌన్సిలువారు సమావేశమై యీక్రింది తీర్మానం చేసిరి. బెజవాడలోని యస్. ఆర్. ఆర్. కాలేజీకి జూను 1944 మొదలు మూడు సంవత్సరముల వరకు విశ్వవిద్యాలయమునకు అనుబంధితకళాశాలగ నుండుటకు అనుమతి యొసంగబడెను.

సుంటూరులోని స్త్రీల కళాశాలలో కొన్ని ప్రత్యేక శాస్త్రవిషయములను నేర్పుటకు ఏర్పాటు చేయవలెనని తీర్మానింపబడెను.

నెల్లూరులోని ఎ. ఆర్. కాలేజి ఫస్టుగ్రేడు కాలేజీగా ఉండికొన్ని నిర్దిష్టశాస్త్రవిషయములను 1944 జూను మాసం నుండి బోధించవలెనని తీర్మానం చేయబడెను.

విద్యాప్రవీణపరీక్షకు ఆయుర్వేదం కూడా ఒక ప్రత్యేక పరీక్షాశాస్త్రంగా నిర్ణయింపబడెను.

గృహనిర్వహణశాస్త్రము, ఆంగ్ల మెట్రిక్యులేషను పరీక్ష పరీక్షా శాస్త్రములలో నొకటిగా నుండవలెననియు నిర్ణయింపబడెను.

స్వ. వి.

అ. భా. కిసాన్ సభ

